# వ్యాస రత్నాలు

(సాహిత్య వ్యాసాలు)



ప్రధాన సంపాదకులు :

## డా. రత్నశేఖర్ కట్టెపోగు

సంపాదక వర్గం :

డా. కాకాని సుధాకర్

కె.వి. పద్మావతి

పి. ఉషారాణి

డా. విజయకుమార్ బండారు

డా. శ్రీనివాసరావు గుండెమెడ

Scanned with CamScanner

# వ్యాస రత్నాలు

(సాహిత్య వ్యాసాలు)

ప్రధాన సంపాదకులు

**డా॥ రత్నశేఖర్ కట్టెపోగు**

ప్రిన్సిపాల్, యస్.వి.కె.పి. కళాశాల, పొదిలి.

సంపాదక వర్గం

**డా॥ కాకాని సుధాకర్,**

తెలుగు శాఖ యస్. యస్. యన్. కళాశాల, నరసరావు పేట.

**కె. వి. పద్మావతి,**

తెలుగు శాఖ వి.యస్.ఆర్. & యన్.వి.ఆర్. కళాశాల, తెనాలి.

**పి. ఉషారాణి,**

ప్రిన్సిపాల్, యస్.జి.వి. ఓ. కళాశాల, తిమ్మసముద్రం.

**డా॥ విజయ కుమార్ బండారు,**

పోస్ట్ డాక్టరల్ ఫెలో, హెచ్.సి.యు., హైదరాబాద్.

**డా॥ శ్రీనివాసరావు గుండెమెడ,**

తెలుగు శాఖ ఆంధ్ర ముస్లిం కళాశాల, గుంటూరు.

ప్రచురణ :

రోషన్ పబ్లికేషన్స్

2017

Scanned with CamScanner

**VYASA RATNALU (Essays)**

First Edition : © 2017

# VYASA RATNALU (Essays)

First Edition : @ 2017

Copy Right : Chief Editor

Copies 500

Price 550/-

**Books Available at :**
All Leading Book Shops,
*www. vyasasudha2017.org,*
*www. kinige.org*

**ISBN : 978 - 93-87540 - 03 - 3**

**For Communications :**
**Dr. Ratna Sekhar Kattepogu,**
Principal,
S.V.K.P. Degree College,
Podili, Prakasam (Dt).
Phone : 8008933204,
**Dr. B. Vijaya Kumar** - 9866703130. H.C.U.

Published by : ROSHAN PUBLICATIONS,
Visakhapatanam.

Cover Design : Narasimha, Navya Sai Graphics, Chirala.

Printed at : SRI SRI PRINTERS, VZA.

ISBN:978-93-87540-03-3

Scanned with CamScanner

13. జానపద కళారూపాలు - ప్రదర్శన విధానం - డా॥ ఎస్. ఓబిరెడ్డి 97
14. కందుకూరి వీరేశలింగంగారు - స్త్రీ విద్య
- డా॥యం.భానుప్రసాద్ కుమార్ బాబు 110
15. సినారె మట్టి మనిషీ ఆకాశం ప్రతీకాత్మక కావ్యం
- డా॥ సిహెచ్. కిశోర్ 116
16. పలనాటి పులి. పులుపుల వెంకట శివయ్య వ్యక్తిత్వం
- పలనాడు వెలలేని మాగాణిరా - పాట విశ్లేషణ
- డా॥ కె. సురేశ్ కుమార్ 120
17. జ్ఞానానందకవి - పర్వదిన ప్రశంస- డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్ 127
18. ఖాకీ బతుకులు నవల - దళిత జీవితం - పి. ఏడుకొండలు 135
19. గురజాడ శిష్యత్వం - గురుత్వం - డా॥ టి. జాన్ కిరణ్ బాబు 138
20. జాషువా గబ్బిలం-తాత్త్వికచింతనకు నిదర్శనం -డా॥ కె. పుష్పమ్మ 147
21. శ్రీపాద కథల్లో సామాజిక సమస్యలు - పరిష్కారాలు
- డా॥ చామర్తి అన్నపూర్ణ 156
22. సినారె కవిత్వానుబంధం - క్షేత్రబంధం - మరాటి నరసింహ 166
23. సామాజిక చైతన్యానికి ప్రతీకలు- ప్రేమ్‌చంద్ కవితలు
- ఎం.టి.జ్యోత్స్న 171
24. అత్తగారి కథలు - హాస్యచిత్రణడా॥ గుడిపెళ్ళి అనిత 178
25. ఎరుకల పంచాయితీలు - డా॥ జి. హరిబాబు 185
26. ప్రజల మనిషి వట్టికోట ఆళ్వార్ స్వామి
- డా॥మల్లెగోడ గంగాప్రసాద్ 196
27. ఖడ్గలక్షణ శిరోమణి శాస్త్రకావ్యం -ఛందమ్సురమేశ్ 202
28. దళిత కవిత్వంలో - ముసిం నేపథ్యం - డా॥ గంధం అరుణ 209

# పలనాటి పులి. పులుపుల వెంకట శివయ్య వ్యక్తిత్వం - పలనాడు వెలలేని మాగాణిరా - పాట విశ్లేషణ

– డా॥ కె. సురేశ్ కుమార్,

ఈ నిరంకుశ రాజ్య/ మేలేటి కాలాన/ ఎలుగెత్తి పాడాను/స్వాతంత్ర్య గీతాన్ని/ మరణింపగా బోను/ అమరజీవిని నేను –" అని పుష్కిన్ అన్న మాటలు.

పులుపుల వెంకట శివయ్యకి అక్షరాలా వర్తిస్తాయి. 14 నవంబర్, 1910 న గుంటూరు జిల్లాలోని పలనాడు ప్రాంతం (నరసారావుపేట పక్కన ఉన్న రొంపిచర్ల)లో వైధిక కుటుంబంలో భగవానులు, కోటమ్మ దంపతులకు జన్మించారు. తర్వాత కొంత కాలానికి వినుకొండలో స్థిరపడ్డారు. నలుగురు పిల్లలలో శివయ్య ఒక్కడు. ఉన్నత చదువు చదివాడు. ప్రాథమిక విద్య వినుకొండలో సాగింది. అప్పుడు వీరికి జాషువా గారు గురువులు. విద్యార్థి దశలోనే ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. జైలు జీవితం గడిపారు. ఎమ్.ఎస్.సి చదువు కోసం జాతీయ విశ్వవిద్యాలయంగా పేరొందిన బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి వెళ్ళారు. తొలుత అర్.ఎస్సెస్ 'భావజాలం వైపు ఆకర్షితుడైన తర్వాత నచ్చక తప్పుకున్నారు. తోటి ఆంధ్ర విద్యార్థులైన పోలెపెద్ది నరసింహమూర్తి, చంద్ర రాజేశ్వరరావు, తుమ్మల వెంకటరామయ్యల వలన కమ్యూనిజం వైపు ఆకర్షితులైనారు. 1934 లో కాశీలో చదువు ముగించకుని (చాలించి) గుంటూరు చేరారు.

గుంటూరు చేరిన తర్వాత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ కార్యక్రమంలో పాల్గన్నారు. 1935 నుంచి పార్టీ కార్యకర్త, కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఆర్గనైజర్‌గా పనిచేశారు. రాజకీయ పాఠశాలలు ఏర్పాటు చేయడం, తరగతుల్లో కమ్యూనిజం సిద్ధాంతాలు బోధించడం చేశారు. మాకినేని బసవ పున్నయ్య, మోటూరు హనుమంతురావు, వేములపల్లి శ్రీ కృష్ణ, టి.వెంకటేశ్వర రావు, వై.వి. కృష్ణారావు లాంటి ఎందరో వీరి దగ్గర కమ్యూనిజం సిద్ధాంతాలు నేర్చుకుని ఎదిగిన వారే.

పార్టీ కార్యకర్తలను పోషించడానికి పార్టీని నిర్మించడానికి గుంటూరులో హెూటల్ (పూటకూళ్ళ ఇల్లు) నండూరి ప్రసాదరావుతో కలిపి నడిపారు. జిల్లా వ్యాప్తంగా కూలీ రక్షణ సంఘం, మున్సిపల్ కార్మికుల సంఘాలు, ముఠా కార్మిక సంఘాలు, ప్రెస్ వర్కర్స్ యూనియన్, విద్యార్థి ఉద్యమాలు నిర్మించారు. వాటి నిర్మాణంలో రహస్య జీవితం (1949-1950), జైలు జీవితం గడిపారు. పార్టీ కార్యక్రమాల కోసం పాటలు రాసి నటుడిగా ప్రదర్శనలిచ్చారు.

కమ్యూనిజం, సిద్ధాంతాలను మనసా, వాచా కర్మణా అన్నట్లు ఆచరించాడు.రివిజనిస్టులని, అవకాశవాద రాజకీయాలను ఒప్పుకునేవారు కారు. 1952 నుంచి 1962 వరకు రెండు పర్యాయాల శాసన సభ్యునిగా పని చేశారు (వినుకొండ నుంచి). సొంత పార్టీతో పాటు ఇతర పార్టీ వాళ్ళు కూడా ఈయనను గౌరవించేవారు. ఇక వీరి నిరాడంబరత, నిజాయితీ, నిష్పక్షపాతం సిద్ధాంతం పట్ల వారికున్న అవగాహన, ఆచరణలు ఎదురయ్యే పలు సమస్యలని తన వాక్చాతుర్యంతో, స్నేహభావంతో ఒప్పించడంలో ఆయన పెద్దరికంలో చూసేవారమని సమకాలీకులు చెప్పటాన్ని బట్టి తెలుస్తోంది. నాగార్జున సాగరం ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపనలో వీరి పాత్ర మరువలేనిది. అలాగే ప్రముఖ కమ్యూనిస్టులు రాసిన గ్రంథాలను తెలుగు చేశారు. ఇలా చేయటంలో వీరికి భాషపై, సిద్ధాంతంపై గల పట్టు తెలుస్తుంది.

వీరి వ్యక్తిత్వాన్ని తెలిపే రెండు సంఘటనలు ఉదాహరిస్తాను. వీరి సాహిత్య కృషి, ఆపై పలనాడు....... పాట విశ్లేషణ, ముగింపు.



Scanned with CamScanner

కమ్యూనిస్టుగా పార్టీకోసం పనిచేస్తున్నప్పుడు వినుకొండలో గురువు జాషువా గారిని కలవటం జరిగింది. ఎదిగిన శిష్యుడిని చూసి ముచ్చట పడి భోజనానికి రావోయ్ మా యింటికి అని ఆహ్వానించారు. ఆ రోజు ఆ ఇంట్లో మాంసాహారం వండటం వలన వచ్చిన అతిథికి అదే వడ్డించారు. కూర్చున్న తరువాత పందిమాంసంతో చేసిన వంటకమని తెలిసినా మొదటిసారి మారు మాట్లాడక మాంసాహారంతో బువ్వ తిన్నారు. అప్పుడు జాషువా శిష్యుని మెచ్చుకుని "పనికొస్తావు, పైకొస్తావు. చెప్పటమే కాదు ఆచరించి చూపావు. నాయకులకు అది ఎంతో అవసర"మన్నారు.

మరో సంఘటన పార్టీపై నిషేధం ఉన్నప్పుడు రహస్య జీవితం గడుపుతున్నప్పుడు తన సమాచారాన్ని ఒక కరణం పోలీసులకి చెప్పి పట్టిస్తాడు. తనని పట్టిచ్చినతని పేరు గాని చివరికి కరణం అని కూడా చెప్పని మనిషి.

స్వతంత్రం వచ్చిన తరువాత సమరయోధుల 'పెన్షన్'కి పెట్టమని అప్తులంటే, నా త్యాగాన్ని అమ్ముకోమంటారా? అని ప్రశ్నించిన వ్యక్తి. ఇలా చెప్పుకుంటూ పోతే ఈయన జీవితమంతా నిబద్ధతతోనే ఉంటుంది.

## సాహిత్య కృషి

రాజకీయ రంగంతో పాటు సాహిత్యంలో మంచి అభినివేశం ఉంది వీరికి. అభ్యుదయ రచయితల సంఘం కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. గిడుగు, గురజాడ, వీరేశలింగం గార్ల మీద వ్యాసాలు రాశారు. రాజమహేంద్రవరం వెళ్ళి హితకారిణీ సమాజం నిర్వాహకులు సుందర శివరావు గారిని పంతులు గారి సమకాలికులు కనుమర్తి శ్రీరాములు గారి లాంటి వారిని కలుసుకుని పంతులు గారి పుస్తకాలను తిరిగి ముద్రించటానికి అనుమతి పొందారు. పంతులు గారి జయంతులు, వర్ధంతులు జరిపే పనిని వేడుకగా చేయటంలో ముందున్నారు. అలాగే తెలుగు సాహిత్యంలో దేశభక్తి అనే వ్యాసంలో మధ్యయుగపుతెలుగు సాహిత్యానికి, శ్రీనాథునికి సంబంధించి వీరు చేసిన నిర్ధారణలు గొప్ప పరిశోధనలుగా చెప్పవచ్చు. "పురాణ కవులలో చివరివాడు ప్రబంధ కవులకు మొదటివాడు అయిన శ్రీనాథుడు మధ్యయుగ సారస్వత



Scanned with CamScanner

చరిత్రలో కాకతీయుల కాలపు స్వర్ణ స్మృతులను కలిగించే కవినాథుడనీ 'మధ్యయుగపు సారస్వతంలో శ్రీనాథుడొక్కడే రాజకీయ నిర్వచనంలో దేశ స్వాతంత్ర్యాన్ని ఆశయంగా బోధించాడని' చెప్తారు. వీరి గురించి చేరా (చేకూరి రామారావు) "శివయ్య ఇంకా గొప్ప కవి అయి ఉండేవారు. సాహిత్యకృషి కొనసాగించి ఉంటే. కవిత్వం కంటే గొప్ప పనులు నిర్వహించాలనుకున్నారు. కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాణానికి ప్రజా సమస్యలకి తమని తాము అంకితం చేసుకున్నారు." అంటారు. ఎక్కువ సాహిత్య కృషి చేయకపోయినా వీరు రాసిన గేయాలు ప్రసిద్ధి పొందాయి. వీటిలో తలమానికమైనది పలనాడు వెలలేని మాగాణిరా పాట.

పలనాడు గుంటూరు జిల్లాలో ఉంది. నాటి పల్లవనాడే నేటి పలనాడు. గురజాల, మాచర్ల, శ్రీగిరిపాడు, కారంపూడి, నాగార్జునసాగర్ నుండి నరసరావుపేట, వినుకొండ, గుత్తికొండ, గుళ్ళపల్లి నల్లమల అడవులు, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి ప్రాంతాలు పలనాడుగా చెప్పొచ్చు.

పల్లవ రాజు వంశం వలన ఈ పేరొచ్చింది. రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన ప్రాంతం ఇది. ఎన్నో రాజవంశాలు పుట్టిన నేల. జాషువ అన్నట్లు 'సీమలందు పెఱసీమ గుంటూరుసీమ.' శాతవాహనులు, బృహత్పలాయనులు, ఇక్ష్వాకులు, ఆనంద గోత్రులు, పల్లవులు, రెడ్డి రాజులు ఇలా ఎన్నో రాజవంశాలకి ఈ నేల నిలయం. ఈ ప్రాంతంలో పలనాడు పౌరుషానికి పెట్టింది పేరు. 'హై హయ' రాజవంశీయుల కాలంలో జరిగిన పలనాటి యుద్ధం మరచిపోలేనిది. ఇలా ఈ ప్రాంత విశేషాలని, చారిత్రకతని, సంస్కృతిని, ప్రాభవాన్ని కళ్ళకు కట్టేలా రాసిన వీరు రాసినపాటే 'పలనాడు వెలలేని మాగాణిరా'. పాట ఎత్తుగడే

శాతవాహన తెలుగు చక్రవర్తుల శౌర్య/ మిదె బ్రాహ్మ్య మిదె క్షాత్రమన్న గర్జాఘోష/ పులకలే యెత్తించెరా – పలనాట/ పౌరుషమ్ము పొంగెరా

ఎత్తుగడే గొప్పగా మొదలయింది. మౌర్యుల తర్వాత భారతదేశంలో విశాల సామ్రాజ్యాన్ని స్థాపించినది తెలుగు వారు శాతవాహనులు.



Scanned with CamScanner

శౌర్యానికి, క్షాత్రానికి పౌరుషానికి, మంత్రాంగానికి పలనాటి ప్రాంతం నెలవంటారు.

బుద్ధ నాగార్జునుని బోధ ముద్రాజ్యోతి/ వర మహాయానమై వసుమతిని ప్రవహించి/ హెచ్చుతగ్గులు సమసెరా పలనాట/ విజ్ఞాన ప్రభ వెల్గెరా ॥

బౌద్ధ మతంలో బుద్ధుని తర్వాత అంత ప్రసిద్ధుడు, మహాయాన శాఖ ప్రవర్తకుడు ఆచార్య నాగార్జునుడు. ఈయన ఆధ్వర్యంలో నాగార్జున కొండ (నందికొండ)లో బౌద్ధ విశ్వవిద్యాలయం ప్రపంచ ప్రసిద్ధి చెందినట్లు తెలుస్తుంది. అలాగే బౌద్ధ సంఘంలో అందరూ సమానమేనన్న భావన వెల్లివిరిసిందని, పలనాట విజ్ఞాన ప్రభ వెలిగిపోయిందని అంటారు. అదే భావం బ్రహ్మనాయని కాలంలో కూడా వర్ధిల్లిందని చెప్తారు. ఎందుకంటే బ్రహ్మనాయని కొలువులో సైన్యంతో పంచమ కులస్థులు సైనికులుగా, సైన్యాధిపతులుగా పెద్ద పదవులు పొందారు. చాపకూడుతో సమానత్వాన్ని చాటింది పలనాడు అంటారు. అలాగే ప్రసిద్ధి పొందిన కవులు ఉన్నారంటాడు. పలనాటిలో ప్రసిద్ధమైన బ్రహ్మనాయుడు, నాగమ్మ, బాలచంద్రుల గురించి చెప్తారు.

ఆంగ్లేయులు వచ్చిన తర్వాత దేశాన్ని ఆక్రమించటం, అన్యాయాలు దోపిడీలు పెరిగి కనీస గౌరవం లేని స్థితికి దేశప్రజలు నెట్టేయబడ్డారు. పశువుల గడ్డి మీద కూడా పన్నువేసిన ఘనత ఆంగ్లేయులది. ఎదురు తిరిగిన వారిని ఖైదులో పెడుతున్నారు. ఇటువంటి పరిస్థితి

కలిమీ బలిమీ గల్గు కర్షకుల సీమలో / కాని కాలము వచ్చి కలహములు చెలరేగ/ కుంఫినీ వాడొచ్చెరా – పలనాట/ ఖైదు కొట్లను కట్టెరా/ దాస్యమూ దోపిడీ దారిద్ర్యమూ హెచ్చి/ పాడిపంటల మేలు బంగారు నా తల్లి/ కరువు కాపర మైందిరా పలనాడు/ కంటనీరెట్టిందిరా ॥

సిరి సంపదలకు, పౌరుషాలకు నెలవైన పలనాడు కుంఫిణీ వాడు రావడం వలన, దాస్యమూ, దోపిడీ పెరిగాయంటాడు. ఈ దేశానికి అరిష్టం దాపురించినట్టు కుంఫిణీ వాడొచ్చాడంటాడు. దేశాన్ని దోచుకుంటూ మాట్లాడిన

వారికి ఖైదు చేస్తున్నాడంటాడు. సిరి సంపదలతో తులతూగే ప్రాంతంలో కరువు కాపురం చేస్తోందని, కన్నీరు పెడుతోందని సామన్య పదాలని ఉపయోగిస్తాడు.

ఒక్క సుముహుర్తాన ఉప్పొంగి భరతోర్వి/ స్వాతంత్ర్య శంఖము సింహనాదము చేయ/ మేరువై నిలిచిందిరా – పలనాడు/ ముందుండి పోరిందిరా ॥/ కన్నెగంటి హనుమంతు కోరమీసము ద్రిప్పి/ పలనాటి ప్రజలచే పన్ను లెగ బెట్టించె/ బలియిచ్చె హనుమంతునూ పలనాడు/ పరప్రభుత్వపు గుండ్లకూ ॥/ అనాటి పౌరుషా లానాటి విక్రమా/ లానాటి వైభవాలానాటి సంస్కృతు/ లీనాటికీ చరిత్రలో పలనాడు

విరచించె బంగారుతో ॥ అని సహాయనిరాకరణలో భాగంగా పన్నులు ఎగవేయడం దేశంలో అందరికంటే ముందే గుంటూరి సీమలో మొదలయింది. 'పుల్లరి' కట్టేది లేదని ఎదురు తిరిగిన పల్నాటి పులి కన్నెగంటి హనుమంతు బ్రిటీష్ వాళ్ళ వెన్నులో బాకై నిలిచాడు. ఎక్కడ విప్లవం అన్ని దిక్కులకు ప్రాకుతుందేమోనని అప్పుటికప్పుడు గుంటూరు నుంచి పల్నాడుకి రైలు మార్గం వేశారు ఇటువంటి తిరుగుబాటునణచడానికి. బాల చంద్రుడిలాగే కన్నెగంటి హనుమంతు కుంఫిణీ కుతంత్రాలకు బలైపోయాడు.

అలా ఆనాటి పౌరుషాలు, వైభవాలు, సంస్కృతిధారలు నేటికీ కొనసాగుతున్నాయంటూ –

వెనుక తరముల వారి వీర చరితల సిరులు/ నార్పోసి త్యాగమ్ము నీర్పెట్టి పెంచరా/ విరిసి సుఖములు పండురా పలనాడు/ వెలలేని మాగాణిరా"

– అని అద్భుతమైన ముగింపుతో పాట ముగిస్తాడు. ఇదొక అద్భుతమైన వీరరస, కరుణ రసం కలిగలిసిన ఉత్సాహ భరితమైన పాట. తెలుగు జాతిని చైతన్యవంతం చేసిన కవితలు, పాటల్లో రాయప్రోలు ఏ దేశమేగినా, వేములపల్లి శ్రీకృష్ణ చెయ్యెత్తిజైకొట్టు తెలుగోడా, పైడిపాటి వారి తెలుగుదేశం మనదేనోయి, శంకరంబాడి సుందరాచారి మా తెలుగు తల్లికి మల్లెపూదండ లాగా కామ్రేడ్ పులుపుల వెంకటశివయ్య తాత రాసిన 'పలనాడు వెలలేని మాగాణిరా' పాట

కూడా కలకాలం నిలిచిపోతుంది. ఇదే గాక ఇంకా 17 గేయాలు, పాటలు రాశారు. మే దినోత్సవం, జాతీయ పతాక, కృష్ణానది గురించి, మార్క్సిజం గురించి ఇలా పలు అంశాల మీద పాటలు రాశారు.

జీవితమంతా నమ్మిన సిద్ధాంతం కోసం నిజాయితీగా పనిచేసినవాడు ఎవరితోనైనా వ్యక్తిగత ద్వేషాలకు పోనివాడు ఏనాడు అవకాశవాద రాజకీయాలకి దిగనివాడు. తనని తాను హెచ్చించుకుని పదవులు, పేరు పొందుదామని ఆశించని వాడు, చేయని వాడు, డబ్బు కూడబెట్టనివాడు, నిస్వార్థమైన దేశభక్తుడు జాతీయ జెండా కోసం గొడవ పడి జైలు జీవితం అనుభవించినవాడు. అజాత శత్రువు అమరుడు పులుపుల వెంకట శివయ్య గారి పుట్టిన నెల నవంబరులో వారిని స్మరిస్తూ ...

డా॥ కె. సురేశ్ కుమార్,

తెలుగు అధ్యాపకులు,

టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,

నందిగామ.